DO NOT OPEN THE SEAL UNTIL INSTRUCTED TO DO SO.

**NTSE (T)** **NTSE – NOV, 2018**

**Medium : Telugu** **SCHOLASTIC APTITUDE TEST** **Q. Booklet No. XXXXXX**

**Candidate's Roll Number** **Paper – II**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

**Time allowed : 120 Minutes** **Total Questions : 100** **Maximum Marks : 100**

**INSTRUCTION : Please check that OMR Answer Sheet No. and Question Booklet No. match with each other. If they do not match immediately replace the Question Booklet and OMR Answer Sheet. Candidate should fill the correct Question Booklet No. in OMR Answer Sheet.**

## Instructions to Candidates

Read the following instructions carefully before you answer the questions. Answers are to be SHADED on a SEPARATE OMR Answer sheet given, with a **HB pencil.** Read the **Instructions printed on the OMR sheet carefully before answering the questions.**

1. Please write your Hall Ticket No. very clearly (only one digit in one block) on the OMR Answer sheet as given in your admission card. Please see that no block is left unfilled and even Zeros are correctly transferred to the appropriate blocks on the OMR Answer sheet. For all the subsequent purposes, your Centre Code No. and other details shall remain the same as given on the Admission Card.
2. **Paper-II (Scholastic Aptitude Test)** consists of 100 questions (Q. Nos. 1 to 100).
3. All questions carry **one** mark each.
4. Since **all** questions are **compulsory**, do not try to read through the whole question paper before beginning to answer it.
5. Begin with the first question and keep trying one question after another till you finish all the questions.
6. If you do not know the answer to any question, do not spend much time on it and pass on to the next one. If time permits, you can come back to the questions which you have left in the first instance and try them again.
7. Since the time allotted to the question paper is very limited, you should make the best use of it by not spending too much time on any question.
8. Blank pages are provided for rough work at the end of question paper.
9. REMEMBER YOU HAVE TO SHADE ANSWERS ON A SEPARATE OMR ANSWER SHEET PROVIDED.
10. Answer to each question is to be indicated by SHADING the circle having the number of the correct alternative in the OMR Answer sheet from among the ones given for the corresponding question in the booklet.
11. Now turn to the next page and start answering the questions.
12. The OMR Answer sheet consists of two copies, the ORIGINAL COPY and the CANDIDATE'S COPY. Do not separate or displace them. Do not darken the bubbles in two copies of OMR Answer sheets separately. After the examination, you should hand over the original copy of OMR Answer sheet to the invigilator of the room and can take away the Candidate's copy of OMR Answer Sheet with them.
13. The candidate **need not return** this Question Paper booklet and can take it after completion of the examination. No candidate should leave the examination hall before the end of the examination.

# PAPER – II
# SCHOLASTIC APTITUDE TEST
# (Q. Nos. 1 to 100)
# Max. Marks : 100

**Note :**


**(i)** Subjects, Total Questions of each subject and Marks allotted :-

| | | |
|---|---|---|
| • Physics | 13 Questions | 13 Marks |
| • Chemistry | 13 Questions | 13 Marks |
| • Biology | 14 Questions | 14 Marks |
| • Mathematics | 20 Questions | 20 Marks |
| • History | 12 Questions | 12 Marks |
| • Geography | 12 Questions | 12 Marks |
| • Political Science | 08 Questions | 08 Marks |
| • Economics | 08 Questions | 08 Marks |

**(ii)** **SHADE** the correct alternatives in the OMR Answer Sheet provided, from amongst the ones given against the corresponding questions in the Question Booklet. For shading the circles, use a **HB pencil**.

## PHYSICS

1. అన్ని విధాల ఒకే రకమైన A, B మరియు C అనే 3 లోహపు గోళాలను వేరువేరు విద్యుత్ బంధకపు స్టాండ్‌లపై ఉంచి పటంలో చూపిన విధంగా అవి తాకునట్లు అమర్చారు. సిల్కు గుడ్డతో రుద్దబడి ఆవేశపూరితమైన గాజు కడ్డీని ఒక దానిని లోహపు గోళం A కు దగ్గరగా ఉంచినట్లయితే A, B మరియు C లు పొందే ఆవేశాలు వరుసగా




విద్యుత్ బంధక స్టాండ్లు

**(1)** ధనావేశం, తటస్థం, ఋణావేశం.


**(2)** ఋణావేశం, తటస్థం, ధనావేశం.

**(3)** ధనావేశం, తటస్థం, తటస్థం.

**(4)** ఋణావేశం, ధనావేశం, తటస్థం.

Question Id : 1

2. పటంలో చూపిన విధంగా ఒక కాంతి కిరణం పట్టకం యొక్క ఒక ముఖం AB పై పతనం చెందింది. పట్టిక వేరొక ముఖం AC పై μ వక్రీభవన గుణకం ఉన్న ద్రవం ఉంచినారు. పట్టకం వక్రీభవన గుణకం 3/2 గా గల గాజుతో తయారుచేయబడినది. AC వద్ద కాంతి సంపూర్ణాంతర పరావర్తనం చెందే విధంగా ఉండేందుకు μ యొక్క అవధి ______




**(1)** $\mu > \frac{\sqrt{3}}{2}$ **(2)** $\mu < \frac{3\sqrt{3}}{14}$

**(3)** $\mu < \sqrt{3}$ **(4)** $\mu < \frac{3\sqrt{3}}{4}$

Question Id : 2


3. మన భూమితో పరిమాణం (వ్యాసార్థంతో సహా) సమానంగా గల ఒక గ్రహం ద్రవ్యరాశి, భూమి ద్రవ్యరాశికి 4 రెట్లు ఉన్నది. 3 కిలో గ్రాముల ద్రవ్యరాశి ఉన్న ఒక వస్తువును నిట్టనిలువుగా 3 మీటర్లు ఎత్తటానికి ఆ గ్రహంపై చేయవలసిన పని ______
(భూమిపై $g_e = 10\,m/s^2$)

**(1)** 360 J **(2)** 360 kg

**(3)** 40 J **(4)** 40 kg

Question Id : 3

4. క్లాంప్‌కు బిగించబడిన m ద్రవ్యరాశిగల కప్పీమీదుగా పరిగణలోకి తీసుకోనవసరం లేని దారంతో M ద్రవ్యరాశిగల దిమ్మ పటంలో చూపిన విధంగా మద్దత ఇస్తున్నది. క్లాంప్ కప్పీపై చూపే బలం ______
(g గురుత్వ త్వరణం)




**(1)** $\sqrt{(M-m)^2+m^2}\,g$ **(2)** $\sqrt{(M-m)^2-m^2}/g$

**(3)** $\sqrt{(M+m)^2+m^2}\,g$ **(4)** $\sqrt{(M+m)^2+M^2}\,g$

Question Id : 4

5. నిశ్చల స్థితిలో ఉన్న ఒక చిన్న దిమ్మ ఘర్షణలేని వాలుతలం నుంచి జారుతున్నది. t = (n - 1) నుంచి t = n కాలం మధ్యలో అది ప్రయాణించిన దూరం $S_n$ అయితే, $\frac{S_n}{S_{n+1}}$ = ______

**(1)** $\frac{2n-1}{2n}$ **(2)** $\frac{(2n+1)^2}{2n+3}$

**(3)** $\frac{2n-1}{2n+1}$ **(4)** $\frac{2n+1}{2n-1}$

Question Id : 5

6. మూడు వేరు వేరు నిరోధాలను సమాంతరంగా కలపగా ఫలిత నిరోధం 1 ఓమ్‌కి సమానం. వాటిలో ఏవేని రెండు నిరోధాల నిష్పత్తి 1 : 2. నిరోధపు విలువలు భిన్నాలు కావు, (సహజ సంఖ్యలను పరగణించ వచ్చును) వాటిలో కనిష్ఠ విలువ గల నిరోధం ఓమ్స్‌లో _____

**(1)** 2 **(2)** 3

**(3)** 4 **(4)** 6

Question Id : 6

7. 1.5 వక్రీభవన గుణకం కలిగిన పదార్థంలో చేయబడిన ఒక ద్వికుంభాకార కటక నాభ్యంతరం 5 సెంటీ మీటర్లు. దాని వక్రతా వ్యాసార్థములు సమానమైన, ఆ వక్రత వ్యాసార్థపు విలువ ______ సెం.మీటర్లు.

**(1)** 5 **(2)** 6.5

**(3)** 8 **(4)** 5.6

Question Id : 7


8. $V_1, V_2$ వేగాలతో వ్యతిరేక దిశల్లో ప్రయాణిస్తున్న రెండు రైళ్లు ఒక దాని నొకటి దాటటానికి 3 సెకండ్ల కాలం పట్టగా, దానిలో ఒక దాని వేగం 50% పెంచటం వల్ల 2.5 సెకండ్ల కాలం మాత్రమే పడుతుంది. అవి ఇపుడు రెండు ఒకే దిశలో $V_1, V_2$ వేగాలతో ప్రయాణిస్తే ఒకదాని నొకటి దాటటానికి పట్టే కాలం _______ సెకండ్లు.

**(1)** 10 **(2)** 12

**(3)** 15 **(4)** 18

Question Id : 8

9. A మధ్యచ్ఛేద వైశాల్యం గల ఒక పాత్రలో ఒక సజాతీయ ఘనస్థూపం L పొడవు (L < H/2 పటంలో చూపిన విధంగా), A/5 మధ్యచ్ఛేద వైశాల్యం కల్గి ఉండి దాని నిలువు అక్షంపై రెండు ద్రవపు అంచులు కలిసేచోట పటంలో చూపిన విధంగా అధిక సాంద్రతగల ద్రవంలో L/4 వరకు మునుగునట్లు తేలియాడుతున్నది. తక్కువ సాంద్రతగల ద్రవం వాతవరణంలోకి తెరచబడి ఉన్నది. అయితే ఘన స్థూపం సాంద్రత D =





**(1)** $\frac{4}{5}d$ **(2)** $\frac{5}{4}d$

**(3)** 4d **(4)** $\frac{d}{5}$


Question Id : 9

10. నెమ్మదిగా వేడి చేయటం ద్వారా $-10\ ^\circ C$ వద్ద నున్న ఒక మంచు దిమ్మను $100\ ^\circ C$ భాష్పంగా మార్చుటను సూచించే గ్రాఫ్ రూపం


**(1)**





**(2)**




**(3)**




**(4)**




Question Id : 10


11. వినగల్గే (సంపూర్ణ నిశ్శబ్దం) శబ్దం కనిష్ఠ విలువ 0 dB అనుకుంటే సంపూర్ణ నిశ్శబ్దానికి 1000 రెట్లు సామర్థ్యం గల శబ్దం _______

(1) 3 dB (2) 30 dB

(3) 1000 dB (4) 10 dB

Question Id : 11

12. 2L పొడవు కల్గి క్షితిజ సమాంతరంగా విస్తరించి ఉన్న సమ అయిస్కాంత క్షేత్రం లోని నిశ్చల స్థితిలో చతురస్రాకారంలో ఉన్న ACDE అనే ఒక చుట్టును (coil). దాని తలానికి లంబంగా పటంలో చూపిన విధంగా వదిలారు. ఆ చుట్టు క్షేత్రం నుంచి బయటకు వస్తున్నప్పుడు దాని త్వరణం _______
(గురుత్వ త్వరణం g)





(1) g కన్నా ఎక్కువ (2) g కి రెండు రెట్లు

(3) g కి సమానం (4) g కన్నా తక్కువ

Question Id : 12

13. r విలువ




(1) 2.5 Ω (2) 1 Ω

(3) 1.5 Ω (4) 3 Ω

Question Id : 13

## CHEMISTRY

14. $CuO + H_2 \rightarrow Cu + H_2O$ అనేది CuO ను క్షయీకరించే ఒక తుల్య రసాయన సమీకరణము. STP వద్ద 7.95 గ్రాముల CuO ను క్షయీకరించి $Cu, H_2O$ ను పొందటానికి ఎంత ఘనపరిమాణం గల $H_2$ అవసరమౌతుంది ?

(పరమాణు భారాలు : Cu = 63.5 U, O = 16 U)

**(1)** 0.224 లీ. **(2)** 2.24 లీ.

**(3)** 22.4 లీ. **(4)** 224 లీ.

Question Id : 14

15. క్రింది వానిలో సరి కానిది

**(1)** ఇథనోల్ తీయని వాసన కలిగిన రంగులేని ద్రవము, శుద్ధ ఇథనోల్‌ను అబ్సల్యూట్ ఆల్కహాల్ అందురు.

**(2)** డీనేచర్డ్ ఆల్కహాల్ అంటే ఇథనోల్ రూపంలో లభించే 100% ఆల్కహాల్.

**(3)** గాసొలిన్‌లో 10% ఇథనోల్ (గాసొహాల్) మంచి మోటార్ ఇంధనం.

**(4)** ఇథనోల్ ఆక్సీకరణం చెందునపుడు, ఇథనాల్ మరియు ఇథనోయిక్ ఆమ్లములు పొందు సంధర్భంలో నారింజ వర్ణము గల్గిన $Cr_2O_7^{2-}$ నీలి ఆకుపచ్చ వర్ణము గల్గిన $Cr^{3+}$ గా మారుతుంది.

Question Id : 15

16. జలాంతర్గాములలో పొటాషియం సూపర్ ఆక్సైడ్ $(KO_2)$ ను వాడుటకు గల కారణము

**(1)** గాలిలో తేమను పీల్చుకొనును.

**(2)** గాలిలో $CO_2$ ను పీల్చుకొని $O_2$ గాఢతను తగ్గించును.

**(3)** గాలిలో $CO_2$ ను పీల్చుకొని, $O_2$ గాఢతను పెంచును.

**(4)** ఓజోన్‌ను ఉత్పత్తి చేయును.

Question Id : 16

17. కింది వానిలో క్వాంటం సంఖ్యల సరైన అమరిక ______

**(1)** n = 2, l = 1, m = 0, s = 0

**(2)** $n = 2, l = -2, m = 1, s = +\frac{1}{2}$

**(3)** $n = 2, l = 2, m = -1, s = -\frac{1}{2}$

**(4)** $n = 2, l = 1, m = 0, s = +\frac{1}{2}$

Question Id : 17

18. B, Al, Mg, K లను లోహ (ధర్మం) లక్షణం పెరిగే క్రమంలో అమర్చగా

**(1)** B < Mg < Al < K **(2)** B < Al < Mg < K

**(3)** B < K < Mg < Al **(4)** B < Mg < K < Al

Question Id : 18

19. ఆవర్తన పట్టికలో 3వ పిరియడ్, 3వ గ్రూప్‌నకు చెందిన X అనే మూలకమునకు సంబంధించి ఈ క్రింది వానిలో సరియైనవి (ది)

a.దీనిని థర్మైట్ విధానంలో వాడతారు.

b.దీని రూపాంతరాలలో ఒకటి $X_4$ రూపంలో ఉండే చతుర పరమాణువు.

c.ఇది p-బ్లాక్‌కు చెందిన మూలకం.

d.ఆక్సిజన్, సిలికాన్‌ల తర్వాత భూ పటలంలో సమృద్ధిగా లభించే మూడవ మూలకం.

**(1)** a మరియు b **(2)** b మాత్రమే

**(3)** a, c మరియు d **(4)** a, b మరియు d

Question Id : 19

20. ఈ క్రింది వానిలో ఆక్సీకరణ చర్య కానిది ______

**(1)** తేమ పూరిత సల్ఫర్ డై ఆక్సైడ్ ఉపయోగించి చెరకు రసం లేదా కూరగాయలను విరంజనం చేయుట.

**(2)** సిల్వర్ (వెండి) పై నల్లని సిల్వర్ సల్ఫైడ్ పూత ఏర్పడుట.

**(3)** క్రొవ్వులు ముక్కిపోవుట.

**(4)** గలన లోహముల నుండి మలినాలను తొలగించే పోలింగ్ విధానం.

Question Id : 20

21. ఉష్ణోగ్రతలోని పెరుగుదలతోబాటు ఈ క్రింది వానిలో పెరుగుదల కనిపించే అంశాలు _____

a. ద్రవాల భాష్పీభవనం
b. ఘనపదార్థాల ఉత్పతనం
c. నీటిలో ద్రావితపు ద్రావణీయత
d. నీటిలో వాయువుల ద్రావణీయత

(1) a, b (2) a, c

(3) a, b, c (4) a, b, c, d

Question Id : 21

22. అయానిక పదార్థాలు సులువుగా ఏర్పడుటలో అనుకూలించే అంశాలు _______.

(1) తక్కువ ఎలక్ట్రాన్ ఎఫినిటీ, ఎక్కువ అయనీకరణ శక్తి.

(2) ఎక్కువ ఎలక్ట్రాన్ ఎఫినిటీ, ఎక్కువ అయనీకరణ శక్తి.

(3) తక్కువ ఎలక్ట్రాన్ ఎఫినిటీ, తక్కువ అయనీకరణ శక్తి.

(4) ఎక్కువ ఎలక్ట్రాన్ ఎఫినిటీ, తక్కువ అయనీకరణ శక్తి.

Question Id : 22

23. జింక్‌ను మలినముగా కల్గిన కాపర్‌ను శుద్ధపరిచే విద్యుద్విశ్లేషణ విధానంలో వాడే ఆనోడ్ మరియు కాథోడ్‌లు వరుసగా ________

(1) శుద్ధ జింక్, శుద్ధ కాపర్ (2) శుద్ధ కాపర్, శుద్ధ జింక్

(3) మలినపూరిత కాపర్, శుద్ధ కాపర్

(4) మలినపూరిత జింక్, శుద్ధ జింక్

Question Id : 23

24. క్రింది వానిలో సరికాని విధానం (పద్ధతి) _______

(1) ప్లవన ప్రక్రియ - గాలిని పంపుట - మలిన సల్ఫైడ్ ధాతువు - గాఢత పెరిగిన సల్ఫైడ్ ధాతువు.

(2) భర్జనం - ఆక్సిజన్ సమక్షం - సల్ఫైడ్ ధాతువు - ఆక్సైడ్ ధాతువు

(3) ప్రగలనం - ద్రవకారి సమక్షం - ఆక్సైడ్ ధాతువు క్షయకరణం - లోహం.

(4) భస్మీకరణం - ఆక్సిజన్ సమక్షం - కార్బొనేట్ ధాతువు - ఆక్సైడ్ ధాతువు.

Question Id : 24

25. క్రింది నీయబడిన సమ్మేళనాలలో అడుగున గీతతో సూచించబడిన ఏ కార్బన్ $sp^3$ సంకరీకరణమును పాటించును.

(1) $CH_3-CH_2-\underline{C}H=CH_2$

(2) $CH_3-\underline{C}H_2-NH_2$

(3) $CH_3-\underline{C}O-NH_2$

(4) $CH_3-CH_2-\underline{C}N$

Question Id : 25

26. కర్బన సమ్మేళనాల నామకీకరణంలో ప్రమేయ సమూహాల ప్రాధాన్యతా క్రమము (అవరోహణ క్రమం) _______

(1) $-COOR>-COOH>-CHO>\rangle C=O>R-OH>-NH_2$

(2) $-COOR>-CHO>-COOH>\rangle C=O>R-OH>-NH_2$

(3) $-COOH>-COOR>-CHO>\rangle C=O>R-OH>-NH_2$

(4) $-COOH>-CHO>-COOR>\rangle C=O>-NH_2>R-OH$

Question Id : 26

## BIOLOGY

27. ఈ క్రింది వానిలో దేనిని పక్షులకు మరియు సరీసృపాలకు మధ్య సంధానసేతువుగా భావిస్తారు ?

(1) ఆంఫియాక్సస్ (2) ఆర్కియొప్టెరిక్స్

(3) డైనోసారస్ (4) ఆలిగేటర్

Question Id : 27

28. శుక్రకణములోని ఏ భాగం అండంలోనికి ప్రవేశించటానికి తోడ్పడుతుంది.

(1) తోక (2) మధ్యభాగం

(3) మెడ (4) ఏక్రోజోమ్

Question Id : 28

29. పీల్చిన గాలి నాశికాకుహరం గుండా ప్రయాణించేటప్పుడు ఏమి జరుగుతుంది ?

(1) నాశికాకుహరంలో వాయువు వడపోయబడుతుంది.

(2) గాలి ఎక్కువ తేమగా తయారవుతుంది.

(3) గాలి ఉష్ణోగ్రత, శరీర ఉష్ణోగ్రత దాదాపు సమానమవుతుంది.

(4) ఇవి అన్నియు.

Question Id : 29

30. సరైన విధంగా జతపర్చుము.

| పార్ట్-I | | పార్ట్-II | |
|---|---|---|---|
| (a) | రెటినాల్ | (i) | స్కర్వీ |
| (b) | థయామిన్ | (ii) | కండ్లు పొడి బారడం |
| (c) | ఆస్కార్బిక్ ఆమ్లం | (iii) | రికెట్స్ |
| (d) | కాల్సిఫెరాల్ | (iv) | బెరి బెరి |

(1) a - iii, b - i, c - iv, d - ii

(2) a - iv, b - ii, c - iii, d - i

(3) a - ii, b - iv, c - i, d - iii

(4) a - iv, b - iii, c - ii, d - i

Question Id : 30

31. గరుకు అంతర్జీవ ద్రవ్యజాలంపై ఉన్న రేణువుల వంటి నిర్మాణాలు

(1) లైసోజోములు (2) ప్లాస్టిడ్‌లు

(3) లిపిడ్‌లు (4) రైబోజోమ్‌లు

Question Id : 31

32. ఆల్కలాయిడ్ క్వినైన్ సింకోనా యొక్క ఏ భాగం నుండి లభిస్తుంది ?

(1) బెరడు (2) వేర్లు

(3) ఆకులు (4) విత్తనాలు

Question Id : 32

33. మానవ జీర్ణనాళంలోని నాడీ వ్యవస్థను శాస్త్రవేత్తలు ఏమని పిలుస్తారు ?

(1) వెనుక మెదడు (2) రెండవ మెదడు

(3) ముందు మెదడు (4) మధ్య మెదడు

Question Id : 33

34. కండరాలను ఎముకలతో కలిపే సంయోజక కణజాలం ______

(1) సంధిబంధనం (2) స్నాయు బంధనం

(3) మృధులాస్థి (4) ఏరియోలార్ కణజాలం

Question Id : 34

35. నేత్ర పటలంలో మంచి దృష్టి జ్ఞానం కలిగిన ప్రదేశం

(1) పచ్చ చుక్క (2) దృఢస్తరం

(3) అంధ చుక్క (4) తారక

Question Id : 35

36. జంతువుల ప్రవర్తనను శాస్త్రీయంగా అధ్యయనం చేయటాన్ని ______ అంటారు.

(1) జీవావరణ శాస్త్రం (2) జంతు శాస్త్రం

(3) ఇథాలజీ (4) జంతు భూగోళ శాస్త్రం

Question Id : 36

37. ఈ క్రింది వానిలో సరియైన దానిని గుర్తించండి. ప్రతి మానవ కణంలోను _____ ఉంటాయి.

(1) 23 జతల శారీరక క్రోమోజోమ్‌లు (ఆటోసోమ్స్) మాత్రమే ఉంటాయి.

(2) 23 జతల లైంగిక క్రోమోజోమ్‌లు (అలోసోమ్స్) మాత్రమే ఉంటాయి.

(3) ఒక జత శారీరక క్రోమోజోమ్ (ఆటోసోమ్) మరియు 22 జతల లైంగిక క్రోమోజోమ్‌లు (అలోసోమ్స్) ఉంటాయి.

(4) 22 జతల శారీరక క్రోమోజోమ్‌లు (ఆటోసోమ్స్) మరియు 1 జత లైంగిక క్రోమోజోమ్ (అలోసోమ్) ఉంటాయి.

Question Id : 37

38. ఆహారపు గొలుసు లోనికి కాలుష్యాలు చేరడాన్ని _____ అంటారు.

(1) జైవిక వృద్ధీకరణం (2) జైవిక వ్యవస్థాపనం

(3) జీవావరణం (4) జీవ ద్రవ్యరాశి

Question Id : 38

39. లాలాజలంలో ఉండే ఎంజైమ్ ______

(1) టయలిన్ (2) పెప్సిన్

(3) లైపేజ్ (4) ట్రిప్సిన్

Question Id : 39

40. వాసోప్రెస్సిన్ లోపం వలన కలుగు వ్యాధి

(1) డయాబెటిస్ మిల్లీటస్ (2) గాయిటర్

(3) డయాబెటిస్ ఇన్సిపిడస్ (4) అస్తమా

Question Id : 40

## MATHEMATICS

41. $(k + 3)x^2 - (5 - k)x + 1 = 0$ సమీకరణానికి విభిన్న మూలాలున్నచో k విలువ

(1) k = 1 లేదా k = 13 (2) k < 13 లేదా k > 1

(3) k > 13 లేదా k < 1 (4) k > 12 లేదా k < 1

Question Id : 41

42. ఒక శంకువు మరియు స్థూపముల యొక్క వ్యాసార్థములు 2 : 3 నిష్పత్తిలో మరియు వాటి ఎత్తులు 3:2 నిష్పత్తిలో ఉన్నచో వాటి ఘనపరిమాణముల యొక్క నిష్పత్తి

(1) 9 : 2 (2) 2 : 9

(3) 2 : 3 (4) 3 : 2

Question Id : 42


43. $\operatorname{cosec}\theta - \sin\theta = 4$ అయినచో $\sin^2\theta + \operatorname{cosec}^2\theta$ =

(1) 16 (2) 4

(3) 8 (4) 18

Question Id : 43

44. ΔABC లో, D, E, F లు వరుసగా భుజాలు BC, CA, AB ల యొక్క మధ్యబిందువులు. $AP \perp BC$ అగునట్లు భుజం BC పై P ఒక బిందువు. $\angle DEF = 50°$ అయిన $\angle FPD$ =




(1) $110°$ (2) $120°$

(3) $130°$ (4) $135°$

Question Id : 44

45. 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18 సంఖ్యలు గల 14 కార్డులు ఒక పెట్టెలో వేసి బాగా కలిపారు. అందులో నుండి ఒక కార్డు తీసిన అది 3 లేదా 2 చే భాగించబడు సంఖ్య అగుటకు సంభావ్యత

(1) $\frac{12}{14}$ (2) $\frac{9}{14}$

(3) $\frac{5}{14}$ (4) $\frac{4}{14}$

Question Id : 45

46. $(x^2 - x) = \lambda(2x - 1)$ సమీకరణము యొక్క శూన్యాల మొత్తం సున్న అయిన $\lambda$ =

(1) -2 (2) 2

(3) $-\frac{1}{2}$ (4) $\frac{1}{2}$

Question Id : 46

47. 2 మి.మీ. వ్యాసము గల క్రమ వృత్తాకార స్థూపపు తీగ ఘనపరిమాణము 99 ఘ. సెం.మీ. అయిన స్థూపము యొక్క పొడవు మీటర్లలో

(1) 35.1 (2) 31.5

(3) 53.1 (4) 51.3

Question Id : 47

48. $a^x = b^{y+z}$ అయినచో

(1) $\frac{\log a}{\log b} = \frac{y+z}{x}$ (2) $\frac{\log b}{\log a} = \frac{y+z}{x}$

(3) $\frac{\log a}{\log b} = \frac{x}{y+z}$

(4) $x \log a = yz \log b$

Question Id : 48

49. $\frac{x+1}{2} + \frac{y-1}{3} = 8$, $\frac{x-1}{3} + \frac{y+1}{2} = 9$ అయిన y =

(1) 7 (2) 12

(3) 13 (4) 8

Question Id : 49

50. అంకశ్రేఢిలోని 4 సంఖ్యల మొత్తం 20, వాటి వర్గాల మొత్తం 120 అయిన ఆ సంఖ్యలు

**(1)** 8, 10, 12, 14 **(2)** 6, 8, 10, 12

**(3)** 4, 6, 8, 10 **(4)** 2, 4, 6, 8

Question Id : 50

51. $f(x) = x^2 - 8x + k$ అను వర్గ బహుపది యొక్క మూలాల వర్గాల మొత్తం 40 అయిన k విలువ

**(1)** 36 **(2)** 12

**(3)** 6 **(4)** 18

Question Id : 51

52. $a^{x-1} = bc, b^{y-1} = ca, c^{z-1} = ab$ అయిన $xy + yz + zx$

**(1)** 1 **(2)** 0

**(3)** $\frac{1}{x}+\frac{1}{y}+\frac{1}{z}$ **(4)** $xyz$

Question Id : 52

53. n సరిసంఖ్యయైన n రాశుల మధ్యగతము

**(1)** $\frac{n}{2}$ మరియు $\left(\frac{n}{2}+1\right)$ రాశుల సగటు

**(2)** $\frac{n}{2}$ మరియు $\left(\frac{n+1}{2}\right)$ రాశుల సగటు

**(3)** n మరియు (n + 1) రాశుల సగటు

**(4)** $\frac{n}{2}$ మరియు $\left(\frac{n-1}{2}\right)$ రాశుల సగటు

Question Id : 53

54. $3(\sin x - \cos x)^4 + 6(\sin x + \cos x)^2 + 4(\sin^6 x + \cos^6 x) =$

**(1)** 9 **(2)** 7

**(3)** 13 **(4)** 14

Question Id : 54

55. $x < 1, y < -1$ అయిన $(x - 1, y - 3)$ బిందువు ఉండు పాదము

**(1)** $Q_1$ **(2)** $Q_2$

**(3)** $Q_3$ **(4)** $Q_4$

Question Id : 55


56. $x^3 - 23x^2 + 142x - 120$ యొక్క ఒక కారణాంకము

**(1)** $x - 1$ **(2)** $x + 12$

**(3)** $x + 10$ **(4)** $x - 4$

Question Id : 56

57. ప్రక్క పటములో Δ ABC లో DE || BC మరియు $\frac{AD}{DB} = \frac{3}{5}$, AC = 5.6 అయిన AE =




**(1)** 6 సెం.మీ. **(2)** 9 సెం.మీ.

**(3)** 15 సెం.మీ. **(4)** 2.1 సెం.మీ.

Question Id : 57

58. a, b, c లు అంకశ్రేఢిలో ఉన్న ax + by + c = 0 అను రేఖ ఎల్లప్పుడూ ఒక స్థిర బిందువు గుండా పోతుంది. దాని నిరూపకాలు

**(1)** (1, -2) **(2)** (-1, 2)

**(3)** (1, 2) **(4)** (-1, -2)

Question Id : 58

59. $(b - c)x^2 + (c - a)x + (a - b) = 0$ యొక్క మూలములు సమానమైన $\frac{a+c}{b} =$

**(1)** 1 **(2)** 2

**(3)** 3 **(4)** 4

Question Id : 59

60. బిందువులు (a, 0), (0, b) మరియు (1, 1) సరేఖీయాలు అయిన $\frac{1}{a}+\frac{1}{b} =$

**(1)** 1 **(2)** 2

**(3)** 3 **(4)** 4

Question Id : 60

## HISTORY

61. క్రింది వానిలో సరియైన వ్యాఖ్య :

(1) ఐక్య ఇటలీ రాజుగా 1861లో విలియం-I ను ప్రకటించారు.

(2) జర్మనీ చక్రవర్తిగా 1861 లో విక్టర్ ఇమ్మాన్యుయేల్-II ను ప్రకటించారు.

(3) జర్మనీ చక్రవర్తిగా 1871లో విలియం-I ను ప్రకటించారు.

(4) ఐక్య ఇటలీ రాజుగా 1871 లో విక్టర్ ఇమ్మాన్యుయేల్-II ను ప్రకటించారు.

Question Id : 61

62. 'వియత్నాం ప్రజాస్వామిక గణతంత్రము' నకు ఛైర్మన్

(1) బావోదాయి (2) ఎన్‌గో డిన్ డీం

(3) ఎన్‌గుయెన్ (4) హోచిమిన్

Question Id : 62

63. 'గతంలో కొంతకాలం పాటు ఒప్పందపు కూలీగా ఫిజీ దేశానికి వెళ్ళి ఉండిన ఒక సన్యాసి ఒక రైతాంగ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. గ్రామీణ ప్రేక్షకులకు తులసీదాసు రామాయణంలోని శ్లోకాలను అతను చదివి వినిపించేవాడు' - ఇక్కడ ప్రస్తావించబడిన 'అతను' ఎవరు ?

(1) జింగూరీ సింగ్ (2) యదునందన శర్మ

(3) బాబా రామ్ చంద్ర (4) సహజానంద సరస్వతి

Question Id : 63

64. 19వ శతాబ్దంలో భారతదేశపు వలస ఒప్పంద కూలీల ప్రధాన గమ్య స్థానము/గమ్య స్థానాలు :

(1) ఫిజీ మాత్రమే

(2) ఫిజీ మరియు కరీబియన్ దీవులు మాత్రమే

(3) ఫిజీ మరియు మారిషస్ మాత్రమే

(4) ఫిజీ, కరీబియన్ దీవులు మరియు మారిషస్

Question Id : 64

65. సరియైన కాలక్రమములో అమర్చండి.

A. సైమన్ కమీషన్

B. మొదటి రౌండ్ టేబుల్ సమావేశము

C. గాంధీ – ఇర్విన్ ఒడంబడిక

D. శాసనోల్లంఘనోద్యమ పునఃప్రారంభం

(1) D, C, A, B (2) A, C, B, D

(3) A, B, C, D (4) C, B, A, D

Question Id : 65

66. గుటెన్‌బర్గ్ కనుగొన్న ముద్రణా యంత్రమునకు సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A.మొట్టమొదట ముద్రితమైన పుస్తకము బైబిల్.

B.అప్పటికి హస్తకళగా ఉన్న పుస్తకాల తయారీని ఈ నూతన సాంకేతికత పూర్తిగా తొలగించింది.

C.మొదట్లో ముద్రిత పుస్తకాలు చేతితో తయారుచేసిన రాత ప్రతులను చాలా సన్నిహితంగా పోలి ఉండేవి.

పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది సరియైనవి ?

(1) A మరియు C (2) A మరియు B

(3) B మరియు C (4) A, B మరియు C

Question Id : 66

67. ఫ్రాన్సు దేశపు జాతీయ రంగులు (National colours) :

(1) ఆకుపచ్చ - బంగారు

(2) కాషాయము - తెలుపు - ఆకుపచ్చ

(3) ఎరుపు - నీలము - ఆకుపచ్చ

(4) నీలము - తెలుపు - ఎరుపు

Question Id : 67

68. క్రింది వానిలో స్టాలిన్‌కు సంబంధము లేని అంశము :

(1) వ్యవసాయ భూముల ఏకీకరణ

(2) 'నూతన ఒప్పందం' [న్యూ డీల్] ప్రకటన

(3) పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టడం

(4) శీఘ్ర పారిశ్రామికీకరణ

Question Id : 68

69. ప్రసిద్ధ ఎనేబ్లింగ్ చట్టము జర్మనీలో 1933 లో చేయబడింది. దీనితో హిట్లర్ :

(1) జర్మనీ ఛాన్సలర్‌గా అవతరించాడు.

(2) జర్మనీ నియంతగా అవతరించాడు.

(3) జర్మనీలో సామ్యవాదాన్ని స్థాపించాడు.

(4) జర్మనీ గౌరవాన్ని పునరుద్ధరించాడు.

Question Id : 69

70. బ్రిటీష్ పాలనలో అనుసరించబడ్డ అటవీ విధానాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A.భారతదేశపు మొట్టమొదటి అటవీ ఇన్స్పెక్టర్ జనరల్ బ్రిటీష్ ప్రభుత్వంచే నియమించబడిన ఒక ఫ్రెంచి నిపుణుడు.

B.శ్రీలంకలో పోడు వ్యవసాయానికి 'చెనా'[Chena] అని పేరు.

C.అడవులు అటవీశాఖ నియంత్రణలోకి వెళ్ళడంతో అటవీ తెగల ప్రజలు అనేక విధాలుగా ప్రయోజనం పొందారు.

పై వ్యాఖ్యాలలో సరియైనవి :

(1) B మాత్రమే (2) A మరియు C

(3) A మరియు B (4) A, B మరియు C

Question Id : 70

71. 'మసాయ్ (Masai) అను ఆఫ్రికా పదమునకు అర్థము :

(1) నా పశువులు (2) నా ప్రజలు

(3) నా నేల (4) నా పచ్చికబయలు

Question Id : 71

72. 1868 నాటికి ఇంగ్లాండ్ తను వినియోగిస్తున్న ఆహారంలో 80 శాతాన్ని తానే ఉత్పత్తి చేస్తున్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఈ పెరుగుదల ప్రధానంగా క్రింది వానిలో దేనివలన సాధ్యమయింది ?

(1) వ్యవసాయ సాంకేతికతను సమూలంగా మార్చిన ఆవిష్కరణల వలన

(2) రసాయన ఎరువుల విస్తృత వినియోగం వలన

(3) కొత్త భూములను సాగులోకి తేవడం వలన

(4) కేవలం జీవ ఎరువులను మాత్రమే వాడడం వలన

Question Id : 72

## GEOGRAPHY

73. క్రింది దేశాలను పరిగణించండి :

A. యు.ఎస్.ఏ.
B. ఈజిప్ట్
C. బ్రెజిల్
D. మంగోలియా
E. కెనడా
F. ఉజ్బెకిస్తాన్

పై దేశాలతో విస్తీర్ణం దృష్ట్యా భారతదేశం కంటే చిన్నవి ఏవి?

(1) C మరియు F మాత్రమే
(2) C మరియు D మాత్రమే
(3) B, D మరియు F మాత్రమే
(4) A, B మరియు F మాత్రమే

Question Id : 73

74. క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A.నల్లరేగడి మృత్తికలు అగ్నిశిలల కారణంగా ఏర్పడతాయి.
B.టెరాయి (Terai) అనేది సన్నటి గులకరాతి మేఖల.
C.ఉత్తర మైదానాల యొక్క నూతన ఒండలి నిక్షేపాలను ఖాదర్ అంటారు.

పై వ్యాఖ్యలలో సరియైనవి :

(1) A మరియు B
(2) B మరియు C
(3) A మరియు C
(4) A, B మరియు C

Question Id : 74

75. గోదావరి నదిని 'దక్షిణ గంగ' అని పిలుస్తారు. దీనికి కారణము :

(1) అది పశ్చిమ కనుమలలో జన్మించడము.
(2) దాని పొడవు మరియు పరీవాహ ప్రాంత విస్తీర్ణము.
(3) అది బంగాళాఖాతంలో కలవడము.
(4) అది జలపాతాలను సృష్టించడము.

Question Id : 75

76. క్రింద ఇచ్చిన రాష్ట్రాలలో నైరుతి ఋతుపవనాలు ఆలస్యంగా చేరే రాష్ట్రం ఏది ?

(1) కేరళ
(2) కర్ణాటక
(3) మహారాష్ట్ర
(4) గుజరాత్

Question Id : 76

77. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రకం అడవులు లేవు :

(1) సతతహరిత అడవులు
(2) ఆకురాల్చు అడవులు
(3) ముళ్ళ అడవులు
(4) మడ అడవులు

Question Id : 77

78. 2011 జనగణన ప్రకారం క్రింది వానిలో అత్యధిక లింగ నిష్పత్తి ఎక్కడ నమోదైనది ?

(1) కేరళ
(2) పాండిచ్చేరి
(3) ఢిల్లీ
(4) హర్యానా

Question Id : 78

79. నల్ల రేగడి మృత్తికలలో సాధారణంగా లోపించునది/లోపించునవి :

(1) కాల్షియం కార్బోనేట్
(2) ఫాస్ఫరిక్ సమ్మేళనాలు
(3) మెగ్నీషియం
(4) పొటాష్ మరియు సున్నము

Question Id : 79

80. భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి వేనిని 'ఆధునిక భారత దేవాలయాలు' గా వర్ణించాడు ?

(1) పాఠశాలలు
(2) ఆనకట్టలు
(3) రైల్వే స్టేషన్లు
(4) ఆసుపత్రులు

Question Id : 80

81. క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A.ఈ పంటకు భారతదేశం పుట్టినిల్లని భావిస్తారు.
B.ఇది నల్లరేగడి నేలలలో బాగా పెరుగుతుంది.
C.ప్రపంచంలో దీనిని అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం చైనా.

పైన ఇవ్వబడిన అన్ని వ్యాఖ్యల లోనూ పేర్కొనబడిన పంట :

(1) జనుము
(2) రబ్బరు
(3) పత్తి
(4) చెరుకు

Question Id : 81

82. ఏ శక్తి వనరు యొక్క తలసరి వినియోగాన్ని అభివృద్ధికి ఒక సూచికగా పరిగణిస్తారు ?

(1) పెట్రోలియం
(2) సహజ వాయువు
(3) విద్యుత్తు
(4) సౌర శక్తి

Question Id : 82

83. క్రింది వ్యాఖ్యలను పరిగణించండి. :

A.సమాచార సాంకేతిక మరియు ఎలక్ట్రానిక్ పరిశ్రమ ఉద్యోగులలో 52 శాతం మంది స్త్రీలు.

B.భారతదేశపు ఎలక్ట్రానిక్ రాజధానిగా బెంగళూరు అవతరించింది.

పై వ్యాఖ్యలలో సరి కానిది/సరి కానివి :

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) వీటిలో ఏదీ కాదు

Question Id : 83

84. భారతదేశపు అతిపెద్ద ఓడరేవు :

(1) ముంబై ఓడరేవు (2) కలకత్తా ఓడరేవు

(3) పారాదీప్ ఓడరేవు (4) కాండ్లా ఓడరేవు

Question Id : 84

## POLITICAL SCIENCE

85. "ప్రభుత్వ రూపాలలో ప్రజాస్వామ్యము అత్యున్నతమైనది" అన్న వాదనను సమర్థించడానికి నాలుగు వ్యాఖ్యలు క్రింద ఇవ్వబడ్డాయి. వీటిలో సరికాని దానిని గుర్తించండి.

(1) ప్రజాస్వామ్యం మంచి నిర్ణయాలు తీసుకోవడానికి మెరుగైన అవకాశాలను కల్పిస్తుంది.

(2) ప్రజాస్వామ్యం పౌరుల గౌరవాన్ని ఇనుమడింపజేస్తుంది.

(3) ప్రజాస్వామ్యంలో తప్పులనేవే జరగవు.

(4) ప్రజాస్వామ్యం పౌరుల సమానత్వాన్ని పెంపొందింపజేస్తుంది.

Question Id : 85

86. క్రింది వానిలో ఏ రాష్ట్రం తనకు ప్రత్యేక రాజ్యాంగాన్ని కలిగి ఉన్నది ?

(1) జమ్ము కాశ్మీర్ (2) నాగాలాండ్

(3) గుజరాత్ (4) వీటిలో ఏదీ కాదు

Question Id : 86

87. 1950, 2000 మధ్యగల 50 సంవత్సరాల కాల వ్యవధిలో అన్ని ప్రజాస్వామ్యాలు మరియు నియంతృత్వాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు

(1) నియంతృత్వాలు కొద్దిగా ఎక్కువ ఆర్థికాభివృద్ధి రేటును కలిగి ఉన్నాయి.

(2) ప్రజాస్వామ్యాలు కొద్దిగా ఎక్కువ ఆర్తికాభివృద్ధి రేటును కలిగి ఉన్నాయి.

(3) ప్రజాస్వామ్యాలు చాలా ఎక్కువ ఆర్థికాభివృద్ధి రేటును కలిగి ఉన్నాయి.

(4) ప్రజాస్వామ్యాలు మరియు నియంతృత్వాలు సమానమైన ఆర్థికాభివృద్ధి రేటును కలిగి ఉన్నాయి.

Question Id : 87

88. "...కష్టాలు, కన్నీళ్ళు ఉన్నంత కాలం మన పని పూర్తయినట్లు కాదు" - రాజ్యాంగ సభను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఈ మాటలను అన్నవారు :

(1) డా|| బి.ఆర్. అంబేద్కర్ (2) మహాత్మా గాంధీ

(3) సరోజినీ నాయుడు (4) జవహర్‌లాల్ నెహ్రూ

Question Id : 88

89. రాష్ట్ర శాసన సభకు జరిగిన సాధారణ ఎన్నికల తరువాత ఒక పార్టీ రాష్ట్రస్థాయి పార్టీగా గుర్తించబడింది. మొత్తం ఓట్లలో 6 శాతం ఓట్లు అది పొందింది. దీనితో పాటుగా ఆ పార్టీ కనీసం ఎన్ని స్థానాలను (seats) గెలుచుకుని ఉంటుంది ?

(1) ఒక్క స్థానము (2) రెండు స్థానాలు

(3) మూడు స్థానాలు (4) నాలుగు స్థానాలు

Question Id : 89

90. భారత ఎన్నికల సంఘమునకు సంబంధించి క్రింది వానిలో సరియైన వ్యాఖ్య/వ్యాఖ్యలు :

A.ఎన్నికల విధుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వాధికారులు ప్రభుత్వ నియంత్రణలో కాక ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేస్తారు.

B.ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని అమలుచేస్తుంది. దానిని అతిక్రమించిన అభ్యర్థులనైనా, పార్టీలనైనా శిక్షిస్తుంది.

C.ముఖ్య ఎన్నికల అధికారి రాష్ట్రపతికి గానీ, ప్రభుత్వానికి గానీ జవాబుదారీ కాదు.

D.ముఖ్య ఎన్నికల అధికారి రాష్ట్రపతి చేత నియమించబడతారు.

(1) B మాత్రమే (2) C మాత్రమే

(3) B, C మరియు D (4) A, B, C మరియు D

Question Id : 90

91. భారతదేశంలో ప్రధానమంత్రి :

(1) రాజ్యమునకు అధిపతి

(2) ప్రభుత్వమునకు అధిపతి

(3) రాజ్యమునకు మరియు ప్రభుత్వమునకు అధిపతి

(4) వీటిలో ఏదీ కాదు

Question Id : 91

92. ప్రస్తుతం 'ఆస్తి హక్కు' ఒక

(1) చట్టబద్ధమైన హక్కు (2) మానవ హక్కు

(3) ప్రాథమిక హక్కు (4) సహజ హక్కు

Question Id : 92

## ECONOMICS

93. గత నాలుగు దశాబ్దాలను పరిగణన లోకి తీసుకున్నప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక రంగమునకు సంబంధించి క్రింది వానిలో సరియైన వ్యాఖ్య/ వ్యాఖ్యలు :
A.అత్యధిక మందికి ఉపాధిని కల్పించే రంగంగా తనకున్న హోదాను ప్రాథమిక రంగం కోల్పోయింది.
B.అత్యధిక మందికి ఉపాధిని కల్పించే రంగంగా ప్రాథమిక రంగమే కొనసాగుతున్నది.
C.స్థూల దేశీయోత్పత్తిలో ప్రాథమిక రంగం వాటా గణనీయంగా పడిపోయింది.
D.స్థూల దేశీయోత్పత్తిలో ప్రాథమిక రంగం వాటా కొద్దిగా పెరిగింది.
(1) A మరియు C
(2) B మరియు D
(3) A మరియు D
(4) B మరియు C

Question Id : 93

94. వ్యవస్థీకృత రంగాన్ని 'A' తోను, అవ్యవస్థీకృత రంగాన్ని 'B' తోను సూచించినట్లయితే, క్రింది వానిలో సమకాలీన భారతదేశమునకు సంబంధించి సరియైన వ్యాఖ్య :
(1) ఎక్కువ మంది ప్రజలు 'A' లో పనిచేయాలని అనుకుంటున్నారు. కానీ వారు 'B' లో ఉండవలసి వస్తున్నది.
(2) ఎక్కువ మంది ప్రజలు 'B' లో పని చేయాలని అనుకుంటున్నారు. కానీ వారు 'A' లో ఉండవలసి వస్తున్నది.
(3) ఎక్కువ మంది ప్రజలు 'A' లో పనిచేయాలని అనుకుంటున్నారు. 'A' లోనే ఉన్నారు.
(4) ఎక్కువ మంది ప్రజలు 'B' లో పనిచేయాలని అనుకుంటున్నారు. 'B' లోనే ఉన్నారు.

Question Id : 94

95. "ఈ ప్రపంచం మనకు మన పూర్వీకుల నుండి వారసత్వంగా సంక్రమించినది కాదు - మనం దానిని మన పిల్లల నుండి అప్పుగా తీసుకున్నాం" - ఈ సూక్తి మనం ఏ విధంగా ఉండాలని ఆశిస్తున్నది ?
(1) అభివృద్ధి యొక్క సుస్థిరతకు (sustainability) ప్రాధాన్యత ఇవ్వాలని.
(2) వేగవంతమైన పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని.
(3) అధికంగా భూగర్భ జలాలను తవ్వి తీయాలని.
(4) పునరుత్పాదకాలు కాని వనరులను విస్తృతంగా వినియోగించాలని.

Question Id : 95

96. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని (co-operative day) ప్రతి సంవత్సరం ఎప్పుడు జరుపుకుంటారు ?
(1) జులై నెల మొదటి శనివారము
(2) ఆగస్ట్ నెల మొదటి శనివారము
(3) జులై నెల రెండవ శనివారము
(4) ఆగస్ట్ నెల రెండవ శనివారము

Question Id : 96

97. అమెరికా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను అసాధారణంగా అతి తక్కువ ధరలకు అమ్మగలుగుతున్నారు. దీనికి కారణం :
(1) అమెరికాలో ఉత్పత్తి వ్యయం చాలా తక్కువ కావడం.
(2) అన్ని వ్యవసాయ పనులకు వారు యంత్రాలను వాడడం.
(3) అమెరికా ప్రభుత్వం నుంచి వారికి పెద్ద మొత్తంలో డబ్బులు లభించడం.
(4) వారు బాగా ధనవంతులు కావడం వలన లాభాలను ఆశించక పోవడం.

Question Id : 97

98. క్రింది వానిలో హరిత విప్లవంతో ఎటువంటి సంబంధమూ లేని అంశము :

(1) అధిక దిగుబడి రకం విత్తనాలను వినియోగించడం.

(2) రసాయన ఎరువులను వాడడం.

(3) భూసారం తగ్గిపోవడం.

(4) ఇవన్నీ సంబంధం ఉన్న అంశములే.

Question Id : 98

99. ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉత్పాదకత :

(1) చాలా ఎక్కువ

(2) గణింపబడదు

(3) శూన్యము

(4) చాలా తక్కువ

Question Id : 99

100. క్రింది వ్యాఖ్యలను పరిగణించి దిగువ ఇవ్వబడిన కోడ్‌ల ఆధారంగా సరియైన జవాబును గుర్తించండి.

A.సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం 'సామాజిక మినహాయింపు' (Social exclusion) అనేది పేదరికమునకు ఒక కారణము.

B.సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం 'సామాజిక మినహాయింపు' అనేది పేదరికం యొక్క ఒక పర్యవసానము.

(1) 'A' మాత్రమే సరియైనది.

(2) 'B' మాత్రమే సరియైనది.

(3) 'A', 'B' లు రెండూ సరియైనవి.

(4) 'A', 'B' లు రెండూ సరియైనవి కావు.

Question Id : 100